


రేపటినుంచి టీటీడీ విశ్రాంత ఉద్యోగులకు 'ప్రసాదం' పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల అనంతరం టీటీడీ విశ్రాంత ఉద్యోగులకు, కుటుంబ పింఛన్‌దార్లకు అందించే శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాన్ని నవంబరు 1 నుండి 15వ తేదీ వరకు అందించనున్నారు. తిరుపతిలోని టీటీడీ క్యాంటీన్ వద్ద గల కొత్త జాబిలి భవనంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు. పింఛన్‌దార్లు తమ స్మార్టు కార్డు చూపి ఒక పెద్ద లడ్డూ, ఒక వడ పొందవచ్చు. పిపిఓ నంబర్ల వారీగా ప్రసాదాల పంపిణీ జరుగుతుంది. అదేవిధంగా 12 పేజీల క్యాలెండర్లను పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఉచితంగా పొందాలని కోరడమైనది.

సేంద్రీయ రైతులతో టిటిడి ఒప్పందం



రైతులతో సమావేశమైన ఈవో ఎవి ధర్మారెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

టిటిడి గోశాలలకు అవసరమైన పశుగ్రాసం, భక్తులకు అన్నప్రసాద వితరణకు అవసరమైన కూరగాయలను సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించి టిటిడికి సరఫరా చేసేందుకు రైతులు ముందుకు రావాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టిటిడి ఈవో, కలెక్టర్ ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ అధికారులతో, ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హైబ్రిడ్ నేపియర్ పశుగ్రాసం, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేందుకు సేంద్రియ రైతులతో బై బ్యాక్ ఒప్పందం చేసుకుంటామన్నారు. టీటీడీ నిర్వహిస్తున్న తిరుపతి, పలమనేరు, నెరబైలు వద్ద గల కమలయ్యగారిపల్లి గోశాలలకు రోజుకు 30 టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందన్నారు. ఈ పశుగ్రాసాన్ని సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించాలని, టన్నుకు రూ.2 వేలకు పైగా ధర చెల్లిస్తామని తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా ఘన జీవామతం, ద్రవ జీవామతం ద్వారా పండించాలన్నారు. సంవత్సరం పొడవునా పశుగ్రాసాన్ని, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేలా పలువురు రైతులతో ఒప్పందం చేసుకుంటామన్నారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సేకరిస్తామని, రవాణా ఖర్చులు కూడా టీటీడీనే భరిస్తుందని చెప్పారు. తద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందన్నారు. అంతేగాక ఈ రైతులతో సమావేశాలు, విధివిధానాల రూపకల్పన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ లోని పలు గోశాలలను మోడల్ గోశాలలుగా తీర్చిదిద్దేందుకు టీటీడీ కషి చేస్తోందని ఈవో వివరించారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు తక్కువగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో టీటీడీ ముందుకు రావడం సంతోషకరమన్నారు. సేంద్రియ వ్యవసాయ పంటల వల్ల మన భవిష్యత్తుకే కాకుండా రాబోయే తరాల వారికి కూడా మంచి చేసిన వారమవుతామని, భక్తులకు ఆరోగ్యకరమైన, శ్రేష్టకరమైన భోజనాన్ని అందించినవారమవుతామని చెప్పారు. ఒకసారి టీటీడీతో ఒప్పందం కుదుర్చుకుంటే పశుగ్రాసాన్ని, కూరగాయలను



నిరంతరాయంగా అందించాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతు కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల ద్వారా ఈ విషయానికి సంబంధించి త్వరలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధానం విజయవంతమైతే దేశంలోనే ఇదొక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని తెలియజేశారు. గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ గోశాలల ఆధ్వర్యంలో రైతుల కోసం చేస్తున్న సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జెఈఓ సదా భార్గవి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, ప్రకతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్లు షణ్ముగం, వాసు, తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాల నుంచి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి ధర్నాలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

పట్టాలిచ్చారు సరే..భూములెక్కడ..? : సిపిఎం

ప్రజాశక్తి - బాలాయపల్లి

రెవెన్యూ అధికారులు పదేళ్ల క్రితం మండలంలోని కోటంబేడు గ్రామానికి చెందిన ఎస్సీలకు డీకేటీ పట్టాలతోపాటు పాస్ పుస్తకాలను వెబ్ ల్యాండ్‌లలో పొందుపరిచారు. అయితే ఆ భూములు ఎక్కడ ఉన్నాయని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఆ భూములను పెత్తందారులు ఆక్రమించి ఆన్‌లైన్ లలో నమోదు చేసుకోవడం దారుణమన్నారు. 10 ఏళ్ళు నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కాలయపన చేయడం దారుణమన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములను గ్రామంలోని రైతులు ఆక్రమిస్తే ఆ భూములను రెవెన్యూ శాఖ అధికా రులు ఆన్లైన్లలో నమోదు చేసి పేదల నోరు కొట్టడం దారుణమని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎస్సీలకు ఇచ్చిన భూములు వారికి ఇచ్చేలా ప్రత్యేకమైన చర్యలు చేపట్టకపోతే నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల సిపిఎం సీనియర్ నాయకుడు గజ్జల రాజగోపాల్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల జీవన ప్రతిబింబం 'రాసాని'

ప్రజాశక్తి - క్యాంపస్



రాసాని రచనలపై సమీక్ష

గ్రామీణ ప్రజల జీవన కథా చిత్రం రాసాని నవలల్లో కనిపిస్తుందని రిజిస్ట్రార్ ఆచార్య హుస్సేన్ అన్నారు. ప్రసిద్ధ కథా, నవల, నాటక రచయిత డా. విఆర్.రాసాని ఇటీవల ముద్రించిన "పొలికలబీడు, మట్టిబతుకులు, ఆదియోధుడు" అనే నవలల పరిచయ కార్యక్రమం సోమవారం ఎస్వీ యూనివర్సిటీ గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మహ్మద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు జాతుల జీవితాలను గురించి నవలలు రాసిన అరుదైన రచయిత రాసాని అని కొనియాడారు. సభాధ్యక్షులు మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో గురజాడ, శ్రీపాద, చలం. కొ.కు. రావిశాస్త్రి, మధురాంతకం రాజారాం లాంటివారిలా ఈకాలంలో తెలుగు సాహిత్యంలో రాసాని నిలిచిపోతారని, ఎవరూ స్పృశించని ఇసుళ్లు పట్టేవారి గురించీ, నక్కల వాళ్లు, ఎలుగొడ్లవారు యానాదులు వంటివారి గురించి అరుదైన సాహిత్యాన్ని రాశారని, ఇప్పుడు కాటికాపర్ల గురించి రాశారన్నారు. ఆచార్య కొలకలూరి మధుజ్యోతి "పొలికలబీడు" నవల గురించి మాట్లాడుతూ స్మశానం పైన బతికే కాటికాపర్ల గురించి ఇంతవరకు ఎవరూ రాయిని విధంగా ,శవదహన ఆచారాలు అక్కడా కనిపించే కులాధిపత్యధోరణులు, తాత్విక చింతనలు, నిలువెల్లా మానవత్వం నిండిన కాటికాపర్ల గొప్పతనాలు, వారిపేదరికం, వారిలోనూ కాలానిక ను గుణంగా వచ్చిన చైతన్యాన్ని ఈ నవల నిండా ఆవిష్కరించడిందని చెప్పారు. డా. పిసి.వెంకటేశ్వర్లు "ఆదియోధుడు" నవలను సభకు పరిచయం చేశారు. అందరూ దేవుడిగా కొలిచే శ్రీకష్ణుడిని సుస్థిర,సువిశాల సామ్రాజ్యస్థాపకుడిగా,బహుముఖ ప్రజ్ఞావంతుడిగా ,మనుషులను మానసిక బానిసలుగా మార్చేసే మనువాదనిరోధకుడిగా ఈ నవలలో ఎలా చిత్రంప బడ్డాడో వివరించారు. ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ "మట్టి బతుకులు" నవలలో మట్టిపనులుచేస్తూ, పందుల్ని మేపే వడ్డి బోయల కులంలోని బసివిని దురాచారానికి బలైపోయే ఆడవారి గురించీ, భూస్వాముల దౌర్జన్యాల వైనాన్ని గురించీ ఆలోచనాత్మకంగా చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కే.సురేంద్రబాబు, జి.గోపాలయ్య, కష్ణస్వామిరాజు, ఆకుల మల్లేశ్వరరావు, కలువగుంట, వి.షణ్ముగం, సాకం నాగరాజు, యువశ్రీ, జి.యస్ ప్రసాద్, కొత్వాలు అమరేంద్ర పాల్గొన్నారు.

త్వరలోనే కాళంగి రిజర్వాయర్ గేట్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - కెవిబిపురం



మండలంలో మరమ్మతుకు గురైన కాళంగి రిజర్వాయర్ గేట్లను త్వరలోనే బాగు చేస్తామని సత్యవేడు ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ ఆదినారాయణ నాయుడు చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేవిబి పురం మండలంలోని కాలంగి రిజర్వాయర్ గేట్లను మరమ్మతు చేయడానికి గాను 15 లక్షల రూపాయలు అవసరం అవుతుందన్నారు. ఈ మేరకు ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపామని, త్వరలోనే నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందన్నారు. కాలంగి రిజర్వాయర్ నిర్వహణ కోసం 10 లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరు అయినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టి పెండింగ్లో ఉన్న చెరువు పనులను పూర్తి చేయించడానికి చట్ట పరంగా ముందుకు వెళ్తామన్నారు. ఇప్పటికే సంబంధించిన నోటీసులు జారీ చేశామన్నారు. పలు చెరువుల్లో మట్టి తవ్వి తరలించడానికి ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు పంపినా, ప్రస్తుతం పడుతున్న వర్షాలకు మట్టి తరలింపు సాధ్యం కాదన్నారు. ఇరిగేషన్ ఏఈ బాబు పాల్గొన్నారు.

వేదాంతపురం వెంచర్ తుడాదే : వీసీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామ పరిధిలో తిరుపతి పట్టణాభివద్ధి సంస్థ(తుడా) విక్రయించిన ప్లాట్ కొనుగోలుదారులు అధైర్య పడాల్సిన అవసరంలేదని వీసీ హరికష్ణ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకే తుడా అభివద్ధి చేసిన స్థలంలో లే ఔట్ వేసి ప్లాట్లు విక్రయించామని తెలిపారు. బాధితులకు పరిహారం చెల్లించి భూసేకరణ ప్రక్రియ ద్వారా భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. సోమవారం తుడా కార్యాలయంలో ఉపాధ్యక్షులు(వీసీ) హరికష్ణ విలేకరులతో మాట్లాడుతూ వేదాంతపురం గ్రామ పరిధిలోని తుడా లే ఔట్ లో ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా చొరబడటమే కాకుండా ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారన్నారు. వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వీసీ తెలియజేశారు. వేదాంతపురం గ్రామ పరిధిలోని తుడా స్థలానికి సంబంధించి వివరాలను వెల్లడించారు. వేదాంతపురం సర్వే నెం.196, 202, 203, 204లో 25.22 ఎకరాల భూమిని 1992లో ప్రభుత్వ నిబంధనల మేరకు తుడా భూ సేకరణ పద్ధతి ద్వారా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ కేటాయింపును సవాల్ చేస్తూ గతంలో హైకోర్టు లో సి.శంకర్ రెడ్డి, ఇ.పుల్లారెడ్డి ఇతరులు రిట్ పిటిషన్లు దాఖలు చేయగా, వాస్తవిక పరిస్థితుల ఆధారంగా కోర్టు పిటిషన్లను కొట్టివేసిందన్నారు. ఇలా పలుమార్లు పిటిషన్ లు దాఖలు చేశారని గుర్తు చేశారు. 2007 లో సుప్రీంకోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయగా.. అక్కడ కూడా తుడా కు అనుకూలంగా అప్పీల్ ను కొట్టివేసినట్లు వివరించారు. 2020లో శంకర్ రెడ్డి కొడుకు వంశీ వర్ధన్ రెడ్డి రిట్ పిటీషన్ దాఖలు చేయగా సర్వే నంబర్ 203 లో 0.50 సెంట్లు స్థలంలో జోక్యం చేసుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు, ఆ తరువాత 2023 లో పిటీషన్ కొట్టివేసిందన్నారు. ఆ తరువాత కూడా కోర్టు అప్పీల్ కు అవకాశం ఇచ్చినప్పటికీ ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. రెండు దశల్లో చేపట్టిన భూ సేకరణ ప్రక్రియలో పరిహారాన్ని బాధితుల బ్యాంక్ అకౌంట్ లలో జమ చేసినట్లు వివరించారు.

'ఆలయ దర్శిని' సరికొత్త టూర్ ప్యాకేజ్



ప్రజాశక్తి - తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అనుబంధ సంస్థగా ఏపీటీడీసీ ఆలయ దర్శిని పేరుతో సరికొత్త టూర్ ప్యాకేజీలను యాత్రికులకు అందిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికులకు స్థానికలయాలను అతి తక్కువ ధరలతో సందర్శించే సువర్ణ అవకాశం కల్పిస్తోంది. ఈ టూర్ ప్యాకేజీ వివరాలు తెలియజేస్తూ ఏపీ టీడీసీ ఉద్యోగులు తిరుపతిలోని పలు ఆలయాలు, పార్కులు, వివిధ రద్దీ ప్రదేశాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక ప్రజలకు, యాత్రికులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం తిరుపతి మున్సిపల్ ప్రకాశం పంతులు పార్కు వద్ద వాకర్స్ కు కరపత్రాలు పంపిణీ చేశారు. రిజర్వేషన్ సౌకర్యం కొరకు 08772289123 9848007033 నంబర్లను యాత్రకు అందుబాటులో ఉంచారు. ఈ సదవకాశాన్ని తిరుమల తిరుపతి సందర్శనకు విచ్చేసే యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ టూరిజం డివిఎం గిరిధర్ రెడ్డి కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాజు, దామోదర్, ప్రేమ్, శేఖర్, గాంధీ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాంబాబు కుటుంబాన్ని ఆదుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో పని ఒత్తిడి కారణంగా ఇటీవల మతి చెందిన డ్రైవర్ బత్తల రాంబాబు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తురక అమరనాథ్ వడ్దెర డిమాండు చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో సూపర్ వైజరు మారయ్యను కలసి వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీ డిపోలో కార్మికుల సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం మోపుతున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవరు బత్తల రాంబాబు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. అయినా అతనికి సెలవులు మంజూరు చేయకుండా డిపో యాజమాన్యం పనిభారం మోపారన్నారు. బత్తల రాంబాబు కుటుంబానికి రావాల్సిన సదుపాయాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాంబాబు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండు చేశారు. లేదంటే శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రాంబాబు కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జ్ లు వెంబడి రాధాకష్ణ, పులి కుంట్ల గోపి మాదిగ, అధ్యక్షుడు వేలూరు రాజేంద్ర మాదిగ పాల్గొన్నారు.

ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డికి అభినందనలు

క్యాంపస్ : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి సోమవారం శ్వేత భవనంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ పదవిలో ఆయన ఒక సంవత్సర కాలం పాటు ప్రత్యేక అధికారి హోదాలో ఆయన ఎపిక్ స్టడీస్ లో కొనసాగుతారు. ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖల 30 సంవత్సరాలుగా అధ్యాపకులుగా, యూనివర్సిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆయన 10 గ్రంథాలను రచించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఎస్వీయూ మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య పి. నరసింహారెడ్డి, తెలుగు అకాడమీ డైరెక్టర్లు ఆచార్య జే. ప్రతాప్ రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డిపుష్పగుచ్ఛం, దుశ్శాలువలతో అభినందనలు తెలిపారు.



నేనే రంగంలో దిగుతా : బొజ్జల బృందమ్మ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే ఏమాత్రం సహించేది లేదనీ, బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణిగా తానే రంగంలోకి దిగుతానని బొజ్జల బందమ్మ స్పష్టం చేశారు. ఆమె స్వగ్రామం ఊరందూరులో సోమవారం తెలుగు మహిళలతో ఆమె సమావేశమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులకు తలొగ్గి టీడీపీ కార్యకర్తల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా తప్పుబట్టారు. బొజ్జల గోపాలకష్ణారెడ్డి హయాంలో పోలీస్ స్టేషన్లు దేవాలయాలుగా కొనియాడబడేవనీ, స్థానిక ఎమ్మెల్యే పాలనలో హింసా కూపాలుగా మారిపోయాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన తెలిపితే హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, ప్రభుత్వాస్తుల ధ్వంసం కేసులను టిడిపి నాయకులు పై బనాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. నిరసన తెలిపే స్వేచ్ఛా స్వాతంత్ర్యం తమ కార్యకర్తలకు లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలపై ఎందుకు అక్రమ కేసులు బనాయించారంటూ ప్రశ్నించిన తమ కుమారుడు బొజ్జల సుధీర్ రెడ్డిపై రూరల్ సీఐ వ్యవహరించిన



మహిళలతో బొజ్జల బృందమ్మ సమావేశం

తీరు అభ్యంతరకరమన్నారు. ఓ మాజీ మంత్రి కుమారుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి తో వ్యవహరించే తీరు అది కాదని చెప్పారు. పోలీసులు అంటే ప్రజల్లో ధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించాలే కానీ, భయభ్రాంతులకు గురి చేయకూడదని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న దురుద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే తమ కార్యకర్తలందరిపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడని విమర్శించారు. ఇలాగైతే ఓటింగ్ నాటికి టిడిపి కార్యకర్తలను అక్రమ కేసుల్లో బైండోవర్ చేసుకుని ఏకపక్షంగా రిగ్గింగ్ చేసుకునే ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లు ఆరోపించారు. ఎంతమందిపై కేసులు బనాయించినా, తెలుగు మహిళలే ఎలక్షన్లు ముందుండి నడిపించి టిడిపిని గెలిపించి తీరుతామని స్పష్టం చేశారు.



నింద్రలో ఫ్యాక్టరీ వద్ద రైతులతో నిరసన

ఫైనాన్స్ కంపెనీ అడ్వకేట్‌ను అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు

నేతమ్స్ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన రూ.36 కోట్లను తక్షణమే వేలం వేసి చెల్లించాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు జిల్లా నింద్ర మండలంలోని నేతమ్స్ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలను నాలుగేళ్లుగా చెల్లించకుండా, ఫ్యాక్టరీని వేలం వేయకుండా ఫైనాన్స్ కంపెనీ ద్వారా కోర్టుకెళ్లి స్టే తెచ్చి స్వాధీనం చేసుకోవాలని చేసిన ప్రయత్నాన్ని చెరకు రైతులు అడ్డుకున్నారు. 'గో బ్యాక్ అడ్వకేట్ కమిషన్, రైతుల బకాయిలు తక్షణం చెల్లించాలి' అంటూ నినాదాలు చేశారు. దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రైతుల బకాయిలు చెల్లించకుండా, సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం జల్సా చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర

బకాయిలు తక్షణం చెల్లించాలి

ప్రభుత్వానికి చెరకు రైతుల బకాయిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బకాయిలను తక్షణం ఫ్యాక్టరీ వేలం వేసి చెల్లించాలన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు రైతుల బకాయిల గురించి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రైతుల బకాయిలు చెల్లించేంత వరకూ పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చెరకు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి,ఆవుల శ్రీనివాస్ యాదవ్, రైతులు రఘునాథరెడ్డి, సుదర్శననాయుడు, రాజగోపాల్ పాల్గొన్నారు. సిఐ వాసంతి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఫైనాన్స్ కంపెనీ కమిషన్ న్యాయవాది చేసేది లేక వెనుదిరిగారు.

మొక్కల వ్యాధికారకాలలో వైవిధ్యత గుర్తించాలి

క్యాంపస్ : ఆహార భద్రతకై మొక్కల వ్యాధికారకాలలో వైవిధ్యత గుర్తించడం చాలా అవసరమని విసి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి పేర్కొన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ప్లాంట్ పెథాలజీ విభాగంలో జాతీయ వ్యవసాయ ఉన్నత విద్య ప్రాజెక్ట్ సంస్థాగత అభివద్ధి ప్రణాళికలో భాగంగా ఆరు రోజులు పాటు అధ్యాపకులకు, పీజీ విద్యార్థులకు నిర్వహించనున్న ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఆహార భద్రత సాధించాలంటే వ్యాధికారకాల వైవిధ్యతను గుర్తించి నిర్ధారించడం ఎంతైనా అవసరం అని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ బోర్డు మెంబర్ డాక్టర్ పి.వి.సత్యగోపాల్, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి, పరిశోధన సహసంచాలకులు ప్రాంతీయ పరిశోధనా స్థానం తిరుపతి డాక్టర్ సి. రమణ, ప్లాంట్ పెథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.రెడ్డి కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐదు రాష్ట్రాల నుండి తొమ్మిది విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన ట్రైనీలు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


ఉమ్మడి చిత్తూరు జిల్లా బేస్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)మంగళం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్ లో సోమవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు స్కూల్ గేమ్స్‌లో బేస్బాల్ జట్ల ఎంపికను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.కేశవుల నాయుడు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి 90 మంది బాలికలు, 120మంది బాలురు హాజరయ్యారన్నారు. ఈ ఎంపికకు ముఖ్యఅతిథిగా పాఠశాల కమిటీ చైర్మన్ సుశీల, స్కూల్ గేమ్స్ సెక్రటరీలు బాబు, విజయకుమారి, వసంత, సురేష్, బీసీఎం పాఠశాల కరస్పాండెంట్ ప్రియ పాల్గొన్నారన్నారు. బేస్ బాల్ ఎంపికల్లో ప్రతిభ కలిగిన అండర్ 14, అండర్ 17 బాల బాలికల జట్టుల్లో ప్రతి జట్టుకు 16 మంది చొప్పున రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

ఎస్వీయూలో ప్రాచీన కోర్సులు కనుమరుగు

గొడ్డలి పెట్టుగా విభాగాల విలీన ప్రక్రియ

ప్రజాశక్తి - క్యాంపస్



ఉన్నత విద్యా మండలి అసంబద్ధ నిర్ణయాల వల్ల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రాచీన కోర్సులు కనుమరుగవుతున్నట్లు ఆయా విభాగాల పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వర్సిటీ స్థాపించినప్పుడు ఏర్పాటు చేసిన కొన్ని ప్రాచీన కోర్సులు కనుమరుగు కానుండడంతో పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు, యూజీసీ అనుమతిలేని కోర్సులకు పోస్టులు కేటాయించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్ట్స్ విభాగంలో చాలా కోర్సులను మెర్జి చేయడం లేదా దూరవిద్య విభాగానికి తరలించడం వివాదాస్పదంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా యూనివర్సిటీనే నమ్ముకొని ఇక్కడ పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఎస్వీయూలోని జనాభా విద్య విభాగంలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఆ విభాగానికి లేకుండా చేశారు. ఉమెన్ స్టడీస్ సబ్జెక్టును పాపులేషన్ లో విలీనం చేయడం వల్ల పాపులేషన్ లో పూర్తిగా ఉద్యోగాలు లేకుండా చేశారు. ఈ విభాగం 1973వ సంవత్సరంలో ఏర్పడినది. అప్పట్నుంచి కొన్ని వేల మందికి విద్యా ఉపాధిని అందించినది. ఈ విభాగంలో మొత్తం 110మంది విద్యార్థులు పిహెచ్డీలు చేశారు. ఈ సంవత్సరంలో విభాగపు స్వర్ణోత్సవాలను జరుపుకుంది. అయితే 2009లో ఏర్పడిన ఉమెన్ స్టడీస్ ను ఈ విభాగంలో విలీనం చేయడం ద్వారా ఉన్న పోస్టులను ఆ విభాగానికే కేటాయించి పాపులేషన్‌కు అన్యాయం చేశారని వాపోయారు. అయితే ఉమెన్ స్టడీస్ కు యు జి సి అప్రూవల్ లేదు. అది ఒక ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం మాత్రమే. యూజీసీ గుర్తింపు లేని సబ్జెక్టుకు ఎస్వీయూ ఉన్నతాధికారులు పోస్టులను కేటాయించడం ఎంతవరకు సమంజసం అని పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. పాపులేషన్ విభాగం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తప్ప ఆంధ్రప్రదేశ్లో మరెక్కడా లేదు. రాబోవు నోటిఫికేషన్ లో ఈ పోస్టులను పాపులేషన్ లో పిహెచ్డి చేసిన వాళ్లకే కేటాయించాలని అక్కడ విద్యార్థులు, పరిశోధకులు కోరుతున్నారు.



మూఢ నమ్మకాలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

మూఢనమ్మకాలపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో 'మూఢ నమ్మకాలు- నష్టాలు' అనే అంశంపై అవగా హన అక్కరాం పల్లిలోని శ్రీ పద్మావతి మహిళా భ్యుదయ సంఘం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవిందధామం ప్రెసిడెంట్ టెంకాయల దామోదరం మాట్లాడుతూ బల్లి శాస్త్రం, శకునాలు, రాహుకాలలు, గ్రహణాలు, చేతబడులు జ్యోతిష్యాల గురించి వాటిల్లో మూఢనమ్మకాలు ఏవో చక్కగా వివరించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కేవీపీ రాజకుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు నేటి కాలంలో ముఖ్యంగా స్త్రీలపై ఎక్కువ ప్రభావితం చూపుతా యన్నారు. ఇంత అభివృద్ధి చెందిన కాలంలో కూడా చాలామంది మూఢనమ్మకాలను పాటించడం బాధగా ఉందన్నారు. ముఖ్యంగా స్త్రీలు మూఢ నమ్మకాల్ని ఎక్కువగా నమ్ముతు న్నారని, మూఢ నమ్మకాలపై వారికి ఎంతో అవగాహన అవసరం అన్నారు. ఎస్వీయూ మహిళా అధ్యయనం కేంద్రం డైరెక్టర్ ఆచార్య కే. సుధారాణి మాట్లాడుతూ మూఢనమ్మకాల విషయంలో ముఖ్యంగా స్త్రీలు చాలా అప్రమత్తంగా ఉండాలని లేకపోతే చాలా ప్రమాదాలు గురికావాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం అధ్యక్షురాలు డాక్టర్ కే. శ్రీలత కిషోరి, విద్యార్థులు, శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

పార్కులు పరిశుభ్రంగా వుండాలి: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరంలోని మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహణలో వున్న పార్కులు పరిశుభ్రంగా వుండేలా తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన లో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 22, స్పందనకు 26 పిర్యాదులు అందగా, వాటిలో ముఖ్యంగా తిరుపతి ప్రకాశం పార్క్ లో బాత్రూములు సరిగా లేవని, నీరు ఎప్పుడు లీక్ అవుతోందనే ఫిర్యాదుపై కమిషనర్ స్పందిస్తూ సరి చేయించాలని అధికారులకు సూచిస్తూ ప్రతి పార్కును పరిశీలించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల లోపల ఆరు చోట్ల స్పీడు బ్రేకర్లు వేయించాలని, భవాని నగర్ నందు రోడ్డు వేసేందుకు ఇసుక, గులక వేసేసి పనులు చేయడం లేదని, శివజ్యోతి నగర్లో ఎస్.వి.ఎస్ అపార్టుమెంట్ పక్కన గల మునిసిపల్ స్థలంలో చెత్తా చెదారంలో పాములు వస్తున్నాయని, అపరిశుభ్రంగా వుందని, శుభ్రం చేయించాలని, తుంబువాని గుంట స్కూల్ వద్ద గల బ్రిడ్జ్ వద్ద మురికి నీటికి అడ్డంగా చెత్త పేరుకుపోతోందని, కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాదులపై కమిషనర్ స్పందిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపరింటెండెంట్లు, డిఈలు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కట్టుకున్నవాడే కాలయముడయ్యాడు!

నిండు గర్భిణి దారుణ హత్య


హత్యకు గురైన పావని


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు


ప్రజాశక్తి- వరదయ్యపాలెం: కట్టుకున్న వాడే కాలయముడై నిండు గర్భిణిని హత్య చేసిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వరదయ్యపాళెం మండలంలోని బత్తలవల్లం హరిజన వాడకు చెందిన కాటయ్య ఎనిమిది సంవత్సరాల క్రితం ఇరకం పావని(26)ని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవని ఇటీవల కాలంలో పావని పై అనుమానం పెంచుకున్న భర్త చీటికిమాటికి భార్యపై గొడవపడేవాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో హత్య చేసి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. గ్రామస్తుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ నాగార్జున్ రెడ్డి హత్య తీరును, ఇంటి పరిసరాలను పరిశీలించారు. వివాహిత మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సత్యవేడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సిఐ మాట్లాడుతూ కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. భార్య భర్తల మధ్య సరైన సత్సంబంధాలు లేవని గ్రామస్తులు తెలిపిన నేపథ్యంలో హత్యకు గల కారణాలు, కారకులు ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు కాటయ్యను పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నిండు గర్భిణీని కనికరం లేకుండా హత్య చేసిన కాటయ్యను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరారు.

స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎగ్జామ్‌పై శిక్షణ


శిక్షణ ఇస్తున్న విద్యాశాఖాధికారులు

ప్రజాశక్తి -కోట : స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని భవనంలో మండల విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య ఆధ్వర్యంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎగ్జామ్ కోసం సోమవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నవంబరు మూడవ తేదీ జరగనున్న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎగ్జామ్ కోసం కోట మండల స్థాయి నుండి 41 పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. అందులో భాగంగా 41 మంది డిగ్రీ విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ 1, ఎమ్ఈఓ 2లు కలిపి శిక్షణ ఇచ్చారన్నారు. ఈ పరీక్ష రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం వితరణ



యూనిఫాం పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థు లకు ఒక జత యూనిఫాంకు ఒక్కొక్కరికి 400 రూపాయల వంతున మొత్తం 150 మందికి 60 వేల రూపాయల విలువచేసే యూనిఫాం అందించారు. ఈ కార్యక్రమానికి దాతగా సప్తగిరి చేపలపల్లి వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నారాయణ రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదం బాధాకరం

డిఆర్‌యుసిసి మెంబెర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంపై సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్‌యుసిసి మెంబర్, రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడి హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

టిడిపి నాయకుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పుత్తూరు మున్సిపాలిటీ, మిట్టపల్లూరు ఆది ఆంధ్రవాడ గ్రామం లో చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో చంద్రబాబు రూ.3000 కోట్ల అవినీతి చేశాడని నిన్నటి వరకు ఆరోపించిన జగన్ రెడ్డి, ఆయన ముఠా తర్వాత రూ.270 కోట్లు అన్నారు. ఇప్పుడు రూ.27 కోట్లు అంటూ ఎలక్టోరల్ బాండ్స్ చూపిస్తున్నారని జగన్ ముఠా పిచ్చి ప్రయత్నాలు చూసి నవ్వాలో, ఆశ్చర్యపోవాలో, జాలి పడాలో అర్థం కావడం లేదని టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు చంద్రబాబు అరెస్టుకు నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంతోష్ పండారం మణిరెడ్డి , చిరంజీవి, మహేష్, అర్ముగ రెడ్డి, గోపాల్, నారాయణ, సుబ్రమణ్య రెడ్డి,కొప్పారెడ్డి,దశరథన్,ఉమాపతి,లోకేష్, వెంకటముని,పశుపతి,గోపి, మణి రెడ్డి, సంతోష, గణేష్, భాస్కర్,మురుగేష్ రెడ్డి,అర్జున్ రెడ్డి, గోవింద్ స్వామి, యానాద్ రెడ్డి చంద్రశేఖర్, నారాయణ, గోపాల్, దిలీప్ రెడ్డి, మణి రెడ్డి,ఉమాపతి,శశి కుమార్ రామచంద్ర రాజమ్మ దసమ్మ , చిరంజీవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

గూడూరు ఆర్‌డిఓకు అఖిలపక్ష నాయకుల వినతి

ప్రజాశక్తి - గూడూరు : గూడూరు పట్టణంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గూడూరు ఆర్డీవోకి టిడిపి, సిపిఐ నాయకులు సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో టిడ్కో ఇళ్లలో తాగునీటికి నీటి సౌకర్యం కల్పించాలని, శానిటేషన్, లైటింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. గూడూరు పాత బస్టాండ్‌లో ప్రయాణికులు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. ఇటీవల గూడూరు పట్టణంలో గ్యాస్ పైప్ లైన్ కోసం రోడ్లు ధ్వంసం చేశారని, మంచినీటి పైపులైన్లు పగిలి కుళాయిలలో మురికి నీరు ప్రవహిస్తూ కలుషిత నీరు వస్తోందని, రోడ్లు పాడవుతున్నాయని వెంటనే పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు బ్రిడ్జి నిర్మాణం, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఆర్డీఓ మున్సిపల్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీటిని పరిష్కరింకుంటే ఆందోళన చేపడుతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.కె. కాలేషా, ఏఐటియుసి నాయకులు ఎంబేటి చంద్రయ్య, టిడిపి బిసి సెల్ నాయకులు పిల్లెళ్ళ శ్రీనివాసులు, రావుల శివప్రసాద్ గౌడ్ , దయాకర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా పై టిడిపి కసరత్తు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మండలంలో ముసాయిదా ప్రచు రించిన ఓటరు జాబితాపై మండ ల టిడిపి నాయకులు కసరత్తు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గజ్జి మాధవయ్య ఓటరు జాబితాను పరిశీలించారు. అందరి ఓటర్లు ఉన్నాయా, సవరణ చేయాలా వంటి విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గీతాంజలి విద్యార్థులు


రాష్ట్ర షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన గీతాంజలి స్కూలు విద్యార్థులు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక భాకరాపేట గీతాంజలి స్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ గిరికుమార్ రెడ్డి తెలిపారు. అన్నమ య్య జిల్లాలో ఈనెల 18,19వ తేదీల్లో నిర్వహిం చిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ విభాగంలో గీతాంజలి హైస్కూలుకి చెందిన ఏడవ తరగతి విద్యార్థినులు కె నేహా, కె లాస్య ప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జట్టుకు అర్హత సాధించారని కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ వారికి సరైన మార్గదర్శకాలను అందించిన పాఠశాల వ్యాయామ శిక్షకుడైన కృష్ణమూర్తికి అభినందనలు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకే టిడిపి, జనసేన పొత్తు: హరిప్రసాద్


ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసమే టిడిపితో జనసేన పొత్తు పెట్టుకుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి చిత్తూరు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశానికి పార్టీ పరిశీలకుల హోదాలో బొలిశెట్టి సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకున్నారని, ఆ ఎన్నికల్లో వైసిపి నైతికంగా ఓడిపోయిందన్నారు. టిడిపి పోటీ చేసి ఉంటే వైసిపి శక్తి ఏంటో జగన్ కు అర్థమై ఉండేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన సమన్వయంతో పనిచేస్తే వైసీపీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునేందుకు రెండు పార్టీల నేత లు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. జనసేన జిల్లా అధ్యక్షు లు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకొచ్చాక మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయన్నారు. జగన్ కు అధికారం మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు. ప్రకృతి వనరు లతో పాటు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాడని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కిరణ్, దినేష్, యుగంధర్, వినుత, సుభాషిని, కీర్తన, కవిత, వనజ పులివర్తి నాని, మాజీ మంత్రి అమరనాధ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, శంకర్ యాదవ్, పరసారత్నం, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, రాష్ట్ర డిసిప్లనరీ సభ్యులు పిఎస్ మునిరత్నం, చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పాల్గొన్నారు.


ఐక్యత చాటుతున్న టిడిపి, జనసేన నాయకులు

యస్‌టి కాలనీలో పౌరహక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-తడ: వేనాడు గ్రామములోని ఆలపత్రి యస్ టి కాలనీ నందు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు కటారి జయ జయ రావు, రామాపురం పి హెచ్ సి డాక్టర్ మస్తాన్, ఏ పి యమ్ రాజా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వి ఆర్ ఓ ప్రసాద్, ఏ ఎన్‌యం లు, సర్పంచ్ కటారి అన్నపూర్ణ, యం పి టీ సి కె. నదియా హాజరయ్యారు. తహశీల్దారు కటారి జయ జయ రావు పౌర హక్కుల గురించి అవగాహన కల్పించి వారి నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు అన్ని డిపార్టుమెంటు వారు ఏమి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం: వైసిపి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఆ పార్టీ నాయకురాలు బియ్యపు పవిత్ర కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నాలుగు మండలాల వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతివైపుకు పరుగులు తీస్తున్న జగన్మోహన్ రెడ్డి అవసరం ఉందన్నారు. నవరత్నాల ద్వారా ఎన్నో పథకాలను జగనన్న ప్రజలకు అందజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి జగనన్న ఆవశ్యకతను వివరించి వైసీపీని గెలిపించాలన్నారు. జగనన్న ఏం చేస్తున్నారో ప్రజలకు చెబితే చాలన్నారు. కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపిపి జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్, మండల వైసీపీ అధ్యక్షులు రమణయ్య యాదవ్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శివయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞానగిరి ఆధునీకరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుని ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆధునీకరణ పనులను సోమవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మహా మండపం నిర్మాణం, భూసేకరణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సుమారు రూ.3కోట్లతో ఈ పనులు చేపట్టినట్లు ఈ సందర్భంగా అంజూరు శ్రీనివాసులు చెప్పారు. మొత్తం 83 పిల్లర్స్ కు 33 పిల్లర్స్ వేసే పనులను చేపట్టారన్నారు. అవసరమైన మెటీరియల్, కార్మికులు పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కళ్యాణ కట్ట కూడా విజ్ఞానగిరి పైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు లోపల పనులను పూర్తి చేసే విధంగా కాంట్రాక్టరుకు సూచించారు. మహా మండపం నిర్మాణంలో భాగంగా తొలగించాల్సిన ఇళ్లకు సంబంధించి ఆయా యాజమానులతో చర్చించి వారికి తగిన పరిహారం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ నూకరత్నం, ఏఈ పవన్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

అర్‌డి సుబ్రహ్మణ్యం రెడ్డి సేవలు అమోఘం: సర్పంచ్

ప్రజాశక్తి -రేణిగుంట : రాయల్ చెరువు పార్థు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ తో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ సంస్థ అధినేత ఆర్డి సుబ్రహ్మణ్యం రెడ్డి సేవలు అమోఘమని విప్పమాను పట్టడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని విప్పమాను పట్టడు గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ్ రెడ్డి కాలనీలో వైయస్సార్ ప్రీ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధునీకరణ భవనంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయలచెరువు పార్థు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అమ్మ పౌల్ట్రీ ఫార్మ్ అధినేత, మాజీ సర్పంచి ఆర్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రత్నమ్మ విచ్చేశారు. ఆర్డీ సుబ్రహ్మణ్యం రెడ్డిని ఎంపీడీవో రత్నమ్మ గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి గజమాలతో సత్కరించి దుశ్శాలువతో సన్మానించి రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఆధునీకరణ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తీర్చేదిద్దాలని సలహా ఇచ్చిన ఎంపీడీవో రత్నమ్మ రాయలచెరువు పార్థు కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అర్డి సుబ్రహ్మణ్యం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులు గ్రామ సచివాలయ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : మన రాష్ట్రంలో ప్రజలందరికీ ఆరోగ్య పరిరక్షణకై రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ను ప్రారంభించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డి. భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో విసి, రిజిస్ట్రార్లు సందర్శించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని నర్సింగ్ కళాశాల విద్యార్థుల్లో సెప్టెంబర్ 15వ తేదీ నుంచి తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటి సర్వేలో చురుగ్గా పాల్గొని ఆరోగ్యపరమైన డేటాను సేకరించారని ఇందులో భాగంగా సర్వేలో గుర్తించిన ఆరోగ్య బాధితులను మెడికల్ క్యాంప్ కు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని విద్యార్థులకు ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ క్యాంపులో ఆరోగ్య సిబ్బందికి సహకరించిన రోగులకు ఉచితంగా మందులను, కళ్ళజోడులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్పందనకు 15 వినతులు: ఆర్‌డిఓ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల నుండి స్పందన కార్యక్రమానికి 15 వినతులు అందాయని త్వరగా పరిష్కరించాలని తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఆర్ డి ఓ వినతులు స్వీకరించారు.

డికెటి పట్టాలు ఇవ్వాలి

సిపిఎం ఆధ్వర్యంలో జెసికి దళిత రైతుల వినతి


సిపిఎం ఆధ్వర్యంలో జెసికి వినతిపత్రం అందిస్తున్న దళిత రైతులు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ : 35 ఏళ్లగా తమ అనుభవంలో వున్న భూములు కబ్జాకు గురవుతున్నాయని డికెటి పట్టాలు ఇవ్వాలని తహశీల్దారును కోరినా స్పందన లేదని వెంటనే తమకు పట్టాలివ్వాలని జెసికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశు ఆధ్వర్యంలో దళిత రైతులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశు, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ వడమాలపేట మండలంలోని ఎస్‌బిఆర్ పురం లెక్క దాఖలాలోని 287 సర్వే నంబరు పక్కన గుళూరు దళితవాడకు చెందిన రైతులు గత 35 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న భూమిని భూకబ్జాదారులు ఆక్రమించుకుంటే గత వారంలో వడమాలపేట తహశీల్దారుకు ఫిర్యాదు చేశామని ఆయన స్పందించి ట్రాక్టర్లను, జెసిబిలను తరిమి వేయడంతో ఆ భూమిని రెవెన్యూ, ఫారెస్ట్ జాయింట్ సర్వే చేయాలని, ఆ భూమి అనుభవంలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని తిరుపతి జెసికి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులకు డికెట్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు భూపాల్, రామ్మూర్తి, చిన్నబ్బా, గోపాల్ పాల్గొన్నారు.

ప్రీ-రిపబ్లిక్ డే పెరేడ్ కు మహిళా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : దేశంలో జాతీయ స్థాయిలో జనవరి 26వ తేదీన నిర్వహించే పెరేడ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం తరపున ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి వాలంటీర్స్ హీనా ఫాతిమ (యూనిట్ -7), తెహిత కృష్ణ (యూనిట్ -15), సాయి నేహా (యూనిట్-11) ప్రీ -ఆర్డీ కి ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ కో -ఆర్డినేటర్ ఆచార్య ఎమ్.విద్యావతి సోమవారం పేర్కొన్నారు. నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో నిర్వహించే వెస్ట్ జోన్ ప్రీ-ఆర్డీ క్యాంపునకు ఎంపికైన వాలంటీర్స్‌తో పాటు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కంటింజెంట్ లీడర్‌గా ఎన్ఎస్ఎస్ యూనిట్ - 8 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా కె స్వాతి ఎంపికై ఏపి వాలంటీర్సు కో ఆర్డినేట్ చేయడానికి వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య డి భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి మాధవి, డి యువశ్రీ, ఎమ్ పద్మావతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు అభినందనలు తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయండి

- పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయి నుండి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పోరాటాలు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ నూతన కార్యవర్గ ఆహ్వాన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గౌడపేర చిట్టి బాబుకు పీసీసీ అధ్యక్షుడు గుర్తింపు కార్డును అందజేసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయబోతుందని విజయమే లక్ష్యంగా పిసిసి నూతన కార్యవర్గం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పైన, జాబ్ క్యాలెండర్ కోసం వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న కరువు కష్టాల గురించి, పంచాయతీల నిధుల మళ్లింపు, ఉద్యోగుల ఓపిఎస్ డిమాండ్ల సాధన కోసం ఎక్కడికక్కడ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

నల్లగంగమ్మకు రూ.50వేలు విరాళం


గంగమ్మ ఆలయానికి విరాళం అందిస్తున్న భక్తుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని బహదూర్ పేట తెట్టు వద్ద వెలసిన నల్ల గంగమ్మ అమ్మవారి వెండి కవచం తయారీకి భాస్కరపేటకు చెందిన చంద్రయ్య కుమారుడు సజ్జా అవినాష్ అనే భక్తుడు సోమవారం రూ.50,105లు విరాళంగా అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుల కంఠా రమేష్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, అనిల్, యాదగిరి, సుధాకర్, పూజారి గుణ, కుప్పయ్య పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో ఆయుధపూజ, రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సోమవారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. ఎర్రచందనం పరిరక్షణలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు, పోలీసుస్టేషన్, కార్యాలయానికి పూజలు చేశారు. గన్ లు, తుపాకులు నిల్వ ఉంచే స్టోర్ రూమ్ లో దుర్గామాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ చక్రవర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ వార్షిక లెక్కల అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ పంచాయతీ వార్షిక లావాదేవీలకు సంబంధించి 2016 నుండి 2023 వ సంవత్సరం వరకు ఆడిపూడి ఆషా ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా పొందిన సమాచారం మేరకు అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో ఆడిపూడి ఆషా , సీసీఆర్ (కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్) ప్రతినిధి గుత్తి త్యాగరాజు తన సభ్యులతో ఈ అవకతవకలపై విచారణ జరపాలని తిరుపతి కలెక్టర్ కు స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులను విచారణకు ఆదేశించారు. ఎటువంటి విచారణ జరగకుండా ఆన్లైన్ లో ఫిర్యాదు ను క్లోజ్ చేయడంతో అధికారుల తీరుపై అసంతృప్తితో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తిరుపతి జిల్లా డిపిఓ రాజశేఖర్ రెడ్డి స్వయంగా ఇందిరానగర్ పంచాయతీలో విచారణ జరిపి రికార్డులను స్వాధీనం చేసుకుని గూడూరు డిఎల్ పిఓ వెంకటరమణను ప్రత్యేక విచారణ అధికారిగా నియమించారు. ఇందులో భాగంగా సోమవారం ఇందిరానగర్ పంచాయతీ కార్యాలయంలో డిఎల్‌పిఓ వెంకటరమణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గతంలో పనిచేసిన, ప్రస్తుత పంచాయతీ సెక్రెటరీ లు, ప్రస్తుత సర్పంచ్ సల్లా వీరభద్రయ్య ఈ విచారణ కు హాజరు కాగా గత మాజీ సర్పంచ్ రసూల్ సాహెబ్ గైర్హాజరయ్యారు.

విచారణలో ఆసక్తికర విషయాలు

విచారణలో భాగంగా ఆశ్చర్యం కలిగించే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. కురింజల పంచాయతీ కి చెందిన దాదాపు లక్ష రూపాయల బిల్లును ఇందిరా నగర్ పంచాయతీ నుండి చెల్లించిన విషయం అధికారులు గుర్తించారు. ఇందిరానగర్ పంచాయతీ లో గృహనిర్మాణల ఎన్ఓసి లకు సంబంధించి ఒక్కొక్కరికి ఒక్కో రకంగా ఇస్తున్న తీరుపై అధికారులను వివరణ కోరారు. పంచాయతీ కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులు లేకపోవడాన్ని గుర్తించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసంతృప్తి వ్యక్తం

అర్జీదారులు ఆడిపుడి ఆషా, సీసీఆర్ జెఎస్ గుత్తి త్యాగరాజు ఫిర్యాదు చేసిన పలు అంశాలకు సంబంధించి పూర్తి వివరాలతో ఆధారాలను కలెక్టర్ కి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కు అందిస్తామని తెలిపారు. విచారణ పై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వ్యవస్థలను మేనేజ్ చేసి విచారణ ను తప్పుదోవ పట్టిస్తే సీసీఆర్ న్యాయ సలహాదారుల సూచనలతో న్యాయస్థానంని ఆశ్రయిస్తామని తెలిపారు.

విచారణ అధికారి వివరణ


వరదయ్యపాలెం పంచాయతీ వార్షిక లెక్కల అవకతవకలపై విచారణ జరిపేందుకు వచ్చిన ప్రత్యేక అధికారి

విచారణ లో భాగంగా 2016 నుండి 2023 వరకు ఇందిరానగర్ పంచాయతీ లో నిధులు దుర్వినియోగంపై ఆయా సమయాల్లో పని చేసిన సెక్రెటరీలు, స్పెషల్ ఆఫీసర్‌ల వద్ద నుండి స్టేట్‌మెంట్ అడగగా నవంబర్ 9 వ తేదీ పూర్తి వివరాలతో రికార్డులు సమర్పిస్తామని తెలిపారు. ఆ తర్వాత పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదికను కలెక్టర్ కి అందజేస్తామని ప్రత్యేక విచారణ అధికారి వెంకటరమణ తెలిపారు. విచారణకు సంబంధిత వ్యక్తులను అందరిని పిలవాలని విచారణ అధికారులు ఆదేశాలు జారీచేసినా స్థానిక పంచాయతీ కార్యదర్శి ముందస్తు అధికారిక సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.

SPECIAL No. 1 - COURT BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP. NO. 159 OF 2023

Karakolli Subbaiah .....Petitioner

Vs

1. Chandraiah Nelavala,
2. Futuren General India Insurance, Co, Ltd .....Respondents

To
Chandraiah Nelavala,
S/o. Pondaiah,
Bhimavaram, Naidupeta, Nellore,
Andhra Pradesh - 524126. ....1st Respondent

The Petitioner filed the above MCOP for claiming compensation due to the accident and the MCOP is posted to 18/12/2023 at AM for your appearance. Hence please take notice that if you fail to appear either in person or through your pleader, on the above said date, on the above said court, the above case will be heard and decided in your absence treated you as expert.

K. Naveen Kumar,
Counsel for the Petitioner
Chennai

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.1026 of 2021

Between:
V.Balaji ...**Plaintiff**
And:
N.Hari Babu ...**Defendant**

SUMMONS TO DEFENDANT

To
N.Hari Babu,
S/o Nagaraju,
Teacher,MPP School,
B.V.Puram and Post
Srikalahasthi Mandal,
Tirupati District.

Sir, Please take summons that the above suit filed by the plaintiff V.Balaji for recovery of monety stands posted to **29-11-2023** for your appearance. Therefore please be present either by person or through your Advocate before the above court by **10-30 A.M on 29-11-2023** and file your written statement if any in the above suit without fail, otherwise the above matter will be decided ex-parte.

Sd/-U.SESHADRI NAIDU
Advocate for Plaintiffs
Chittoor, Date. 21-10-2023